# APTET – Paper- II A – 2024

## (04.03.24_S1_Social_EM&TM)

1. In this stage 'self concept' begins
   1. Infancy
   2. Early childhood
   3. Late childhood
   4. Puberty

   ఈ దశలో 'ఆత్మ భావన' ప్రారంభమవుతుంది.
   1. శైశవ దశ
   2. పూర్వ బాల్యదశ
   3. ఉత్తర బాల్యదశ
   4. యవ్వనారంభ దశ

2. The book 'Hereditary Genius' is written by
   1. John Locke
   2. Elizabeth B. Hurlock
   3. Francis Galton
   4. Prof. Kuppu Swamy

   'హెరెడిటరీ జీనియస్' అనే పుస్తక రచయిత
   1. జాన్ లాక్
   2. ఎలిజబెత్ బి.హర్లాక్
   3. ఫ్రాన్సిస్ గాల్టన్
   4. ప్రొ. కుప్పుస్వామి

3. Chronological age and Mental age of a student are 8 years and 10 years respectively. Then intelligence quotient (IQ) of the student is
ఒక విద్యార్థి వాస్తవిక వయస్సు 8సం॥లు, మానసిక వయస్సు 10సం॥లు. అయిన ఆ విద్యార్థి ప్రజ్ఞాలబ్ధి ( IQ )

1. 100
2. 105
3. 115
4. 125

4. A person wants to have his own home and wants to live with others. This need comes under

1. Need for self respect
2. Physiological need
3. Need for safety
4. Need for love and affection

ఒక వ్యక్తి స్వంత గృహం కావాలనుకోవడం, ఇతరులతో కలసి ఉండాలని కోరుకోవడం ఈ అవసరం కిందకి వస్తాయి

1. ఆత్మగౌరవ అవసరం
2. శారీరక అవసరం
3. భద్రత అవసరం
4. ప్రేమ-వాత్సల్య సంబంధిత అవసరం

5. The number of tests in "differential aptitude test battery" by K. Bennet
కె.బెన్నెట్ అభివృద్ధి పరచిన "డిఫరెన్షియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ బ్యాటరీ"లోని సహజ సామర్థ్యాల సంఖ్య

1. 6
2. 8
3. 10
4. 12

6. Pavlov's experiments conducted on dogs come under

   1. Insightful learning
   2. Social learning
   3. Classical learning
   4. Operant conditioning

   కుక్కల మీద పావ్‌లోవ్ చేసిన ప్రయోగాలు వీటి కిందికి వస్తాయి

   1. అంతరదృష్టి అభ్యసనం
   2. సాంఘిక అభ్యసనం
   3. సాంప్రదాయక నిబంధనం
   4. కార్యసాధక నిబంధనం

7. The chairman of National Educational Policy - 2020 is

   1. Dr. Kasturi Rangan
   2. Dr. D.S. Kothari
   3. N.R. Narayana Murthy
   4. Smrithi Irani

   జాతీయ విద్యా విధానం - 2020కి చైర్మన్‌గా వ్యవహరించిన వారు

   1. డా॥ కస్తూరి రంగన్
   2. డా॥ డి.ఎస్. కొఠారి
   3. యన్.ఆర్. నారాయణ మూర్తి
   4. స్మృతి ఇరానీ

8. Expand DIKSHA
DIKSHA ను విస్తరించండి.
1. Digital Initiative for Knowledge Sharing
2. Digital Initiative for Knowledge Systems For Higher Activities
3. Digital Intelligence for Knowledge Sharing
4. Digital Infrastructure for Knowledge Sharing

9. According to National Educational Policy - 2020, pattern of Education levels is
జాతీయ విద్యా విధానం - 2020 ప్రకారం విద్యాస్థాయిలు
1. 5 + 2 + 2 + 5
2. 5 + 3 + 3 + 4
3. 3 + 5 + 3 + 2
4. 7 + 3 + 2 + 2

10. 'Mana Badi Naadu Nedu' programe is intended for
1. Creating infrastructure
2. Providing Mid Day Meal
3. Supply of free books and uniform
4. Providing scholarships to poor students
'మన బడి-నాడు నేడు' కార్యక్రమం దీని కొరకు ఉద్దేశించబడింది.
1. మౌలిక వసతుల కల్పన
2. మధ్యాహ్న భోజన సౌకర్యం
3. ఉచిత పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ
4. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం

11. The main purpose of NCF-2005 is
   1. Providing information
   2. Co-curricular activities
   3. Enhancing computer skills
   4. Construction of knowledge

   NCF-2005 ప్రధాన లక్ష్యం
   1. సమాచారం ఇవ్వడం
   2. సహపాఠ్య కార్యక్రమాలు
   3. కంప్యూటర్ నైపుణ్యాలు పెంచడం
   4. జ్ఞాన నిర్మాణం

12. Right to Education Act-2009 is applicable to children in the age group of
   1. 6-14 years
   2. 5-20 years
   3. 1-10 years
   4. 1-20 years

   బాలల విద్యాహక్కు చట్టం-2009 ఈ వయసు వారికి సంబంధించినది
   1. 6-14 సంవత్సరాలు
   2. 5-20 సంవత్సరాలు
   3. 1-10 సంవత్సరాలు
   4. 1-20 సంవత్సరాలు

13. Teacher should keep these things in mind while teaching in the classroom
    1. Financial position of children
    2. Individual differences
    3. Social status of children
    4. Physical stamina of children

    తరగతి గదిలో బోధన చేయునపుడు ఉపాధ్యాయుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి
    1. పిల్లల ఆర్థిక స్థాయి
    2. వైయుక్తిక భేదాలు
    3. పిల్లల సామాజిక స్థాయి
    4. పిల్లల శారీరక దృఢత్వం

14. In a list of 20 multiple choice questions, a student answered 15 questions correctly. His recognition score is

    20 బహుళైచ్ఛిక ప్రశ్నల నుండి ఒక విద్యార్థి 15 ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చాడు. అయిన అతని గుర్తింపు గణన
    1. 30
    2. 40
    3. 50
    4. 60

15. Language development in children depends on
    1. Heredity only
    2. Environment only
    3. Both heredity and environment
    4. Neither heredity nor environment

    పిల్లల్లో భాషాభివృద్ధి వీటిపై ఆధారపడుతుంది
    1. అనువంశికత మాత్రమే
    2. పరిసరాలు మాత్రమే
    3. అనువంశికత మరియు పరిసరాలు రెండింటి మీద
    4. అనువంశికత, పరిసరాలలో దేనిమీదా ఆధారపడదు

16. Example for short term memory
   1. Remembering family member's names
   2. Remembering class teacher's name
   3. Remembering important questions
   4. Remembering new telephone number

   స్వల్పకాలిక స్మృతికి ఉదాహరణ
   1. కుటుంబ సభ్యుల పేర్లు గుర్తుంచుకోవడం
   2. తరగతి ఉపాధ్యాయుని పేరు గుర్తుంచుకోవడం
   3. ముఖ్యమైన ప్రశ్నల్ని గుర్తుంచుకోవడం
   4. కొత్త టెలిఫోన్ నంబరును గుర్తుంచుకోవడం

17. Disability in doing mathematical calculations is called
   1. Dyscalculia
   2. Dyslexia
   3. Dysphasia
   4. Dysgraphia

   గణిత గణనలు చేయడంలో ఏర్పడే సమస్యలకు సంబంధించిన వైకల్యం
   1. డిస్‌కాలిక్యులియా
   2. డిస్‌లెక్సియా
   3. డిస్‌ఫేసియా
   4. డిస్‌గ్రాఫియా

18. As per RTE-2009, seats to be allotted to students of weaker sections in private schools are

   బాలల విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు తమ పాఠశాలల్లో అణగారిన వర్గాల పిల్లల చదువు నిమిత్తం కేటాయించవలసిన సీట్లు
   1. 15%
   2. 20%
   3. 25%
   4. 30%

19. ‘Sour grape mechanism’ is an example for

1. Displacement
2. Rationalization
3. Projection
4. Compensation

‘అందని ద్రాక్షపళ్ళు పుల్లన’ అనేది దీనికి ఉదాహరణ

1. విస్థాపనం
2. హేతుకీకరణం
3. ప్రక్షేపణం
4. పరిహారం

20. Kiran got two jobs. He likes both of them. But he has to choose only one. This is

1. Avoidance – Avoidance conflict
2. Approach – Avoidance conflict
3. Approach – Approach conflict
4. Dual Approach – Avoidance conflict

కిరణ్ రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. అతనికి రెండూ ఇష్టమే. కానీ ఒకదానినే ఎంపిక చేసుకోవాలి. ఇది

1. పరిహార - పరిహార సంఘర్షణ
2. ఉపగమ - పరిహార సంఘర్షణ
3. ఉపగమ - ఉపగమ సంఘర్షణ
4. ద్విఉపగమ - పరిహార సంఘర్షణ

21. 'Id, Ego and Super ego' are part of

1. Eric Erickson's theory
2. Sigmund Freud's theory
3. G W Allport's theory
4. Eyesenck's theory

'ఇడ్, ఈగో, సూపర్ ఈగో' అనేవి దీనిలో భాగం

1. ఎరిక్ ఎరిక్సన్ సిద్ధాంతం
2. సిగ్మాండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతం
3. జి.డబ్ల్యు. ఆల్‌పోర్టు సిద్ధాంతం
4. ఐసెంక్ సిద్ధాంతం

22. One of the following is NOT an Environmentalist

1. W.C. Bagley
2. Gordon Freeman
3. Watson
4. M.S. Galton

క్రిందివానిలో పర్యావరణవేత్త కానివారు

1. W.C. బాగ్లే
2. గోర్డాన్ ఫ్రీమన
3. వాట్సన్
4. M.S. గాల్టన్

23. The most successful style of child rearing is

1. Authoritative parenting
2. Authoritarian parenting
3. Permissive parenting
4. Uninvolving parenting

క్రిందివానిలో పిల్లల పెంపకం రకాలలో విజయవంతమైనది

1. సాధికారతత్వ పెంపకం
2. నిరంకుశ పెంపకం
3. అనుమతించే పెంపకం
4. జోక్యం చేసుకోకపోవడం

24. 1 Mega byte is equal to

1. 1024 bytes
2. 1024 kilobytes
3. 1024 Gigabytes
4. 1024 Terabytes

1 మెగాబైట్ దీనికి సమానం

1. 1024 బైట్స్
2. 1024 కిలోబైట్స్
3. 1024 గిగాబైట్స్
4. 1024 టెరాబైట్స్

25. CPU consists of

1. Control unit, Arithmetic and logical unit and memory unit
2. Control unit, key board and scanner
3. Memory unit, printer and scanner
4. Microphone , printer and keyboard

CPU వీటిని కలిగి ఉంటుంది

1. కంట్రోల్ యూనిట్, అర్థమెటిక్ అండ్ లాజికల్ యూనిట్ అండ్ మెమరీ యూనిట్
2. కంట్రోల్ యూనిట్, కీబోర్డ్ మరియు స్కానర్
3. మెమరీ యూనిట్, ప్రింటర్, స్కానర్
4. మైక్రోఫోన్, ప్రింటర్, కీబోర్డు

26. Slide show is a part of
Slide show దీనిలో భాగం

1. MS Word
2. MS Excel
3. MS Power point
4. MS Search Engine

27. Continuous and Comprehensive Evaluation (CCE) is proposed by

1. NCF-2005
2. Kothari Commission
3. Secondary Education Commission
4. Janardan Reddy Commission

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని ప్రతిపాదించినది

1. NCF-2005
2. కొఠారి కమీషన్
3. మాధ్యమిక విద్యా కమీషన్
4. జనార్ధన్ రెడ్డి కమీషన్

28. A boy having an IQ of 160 comes under this category

1. Below average
2. Above average
3. Average
4. Gifted

IQ 160 కలిగిన బాలుడు ఈ కేటగిరికి చెందుతాడు.

1. నిదాన అభ్యాసకులు
2. ఉన్నత ప్రజ్ఞావంతులు
3. సగటు ప్రజ్ఞావంతులు
4. ప్రతిభావంతులు

29. This is not a reason for forgetting

1. Disuse
2. Inhibition
3. Repression
4. Over reading

క్రింది వానిలో విస్మృతికి కారణం కానిది

1. అనుపయోగం
2. అవరోధం
3. దమనం
4. అతిగా చదవడం

30. Social intelligence is high in

1. Political leaders
2. Scientists
3. Poets
4. Writers

క్రింది వానిలో సాంఘిక ప్రజ్ఞ ఎక్కువగా వీరిలో ఉంటుంది.

1. రాజకీయ నాయకులు
2. శాస్త్రవేత్తలు
3. కవులు
4. రచయితలు

31. వెళ్లి వచ్చు నాఁడు మళ్లి పోయెడు నాఁడు
వెంట రాదు; ధనము కొంచఁ బోఁడు;
తానదేడఁ బోనొ ధన మేడఁ బోవునో?
విశ్వదాభిరామ వినుర వేమ.

పై పద్యంలో మకుటం

1. విశ్వదాభిరామ వినుర వేమ
2. వేమ
3. వినర వేమ
4. విశ్వదాభిరామ

32. వెళ్లి వచ్చు నాఁడు మళ్లి పోయెడు నాఁడు
వెంట రాదు; ధనము కొంచఁ బోఁడు;
తానదేడఁ బోనొ ధన మేడఁ బోవునో?
విశ్వదాభిరామ వినుర వేమ.

పై పద్యంలో కొంచబోడు అనే పదానికి అర్థం

1. కొంచెం తీసుకుంటాడు
2. అంతా తీసుకుంటాడు
3. తీసుకుని వెళ్తాడు
4. తీసుకొని వెళ్లడు

33. వివిధ జీవప్రక్రియల ద్వారా విచ్ఛిన్న మయ్యే పదార్థాలను జీవవిచ్ఛిత్తి అయ్యే - పదార్థాలు అంటారు. ఈ జీవ విచ్ఛిత్తి అయ్యే రేటు ఒక్కొక్క పదార్థానికి ఒక్కొక్క రకంగా ఉంటుంది. ఆలస్యంగా విచ్ఛిత్తి అయ్యే పదార్థాల వల్ల పర్యావరణ కాలుష్యం ఎక్కువగా జరుగుతుంది. కొన్ని పదార్థాలు వందల సంవత్సరాలపాటు భూమిలో కలసిపోకుండా ఉంటాయి. ఇలాంటి పదార్థాలను 'జీవవిచ్ఛిన్నం కాని పదార్థాలు' అంటారు. ఈ వ్యర్థ పదార్థాలను సరైన రీతిలో తొలగించనట్లయితే విష తుల్యాలుగా మారి నేల, నీరు, గాలి వంటి వనరులను కలుషితం చేస్తాయి.

పర్యావరణ కాలుష్యం ఎక్కువగా దీనివల్ల జరుగుతుంది

1. ఆలస్యంగా విచ్ఛిత్తి అయ్యే పదార్థాల వల్ల
2. జీవవైవిధ్యం లో తేడా వల్ల
3. తొందరగా జీవ విచ్ఛిత్తి అయ్యే పదార్థాల వల్ల
4. ప్రకృతిలో జీవజాలం అసంఖ్యాకంగా పెరిగిపోవడం వల్ల

34. వివిధ జీవప్రక్రియల ద్వారా విచ్ఛిన్న మయ్యే పదార్థాలను జీవవిచ్ఛిత్తి అయ్యే - పదార్థాలు అంటారు. ఈ జీవ విచ్ఛిత్తి అయ్యే రేటు ఒక్కొక్క పదార్థానికి ఒక్కొక్క రకంగా ఉంటుంది. ఆలస్యంగా విచ్ఛిత్తి అయ్యే పదార్థాల వల్ల పర్యావరణ కాలుష్యం ఎక్కువగా జరుగుతుంది. కొన్ని పదార్థాలు వందల సంవత్సరాలపాటు భూమిలో కలసిపోకుండా ఉంటాయి. ఇలాంటి పదార్థాలను 'జీవవిచ్ఛిన్నం కాని పదార్థాలు' అంటారు. ఈ వ్యర్థ పదార్థాలను సరైన రీతిలో తొలగించనట్లయితే విష తుల్యాలుగా మారి నేల, నీరు, గాలి వంటి వనరులను కలుషితం చేస్తాయి.

జీవ విచ్ఛిన్నం కాని పదార్థాలు

1. తొందరగా కలిసిపోతాయి
2. ప్రకృతి వనరులకు దోహదపడతాయి
3. పర్యావరణానికి అనుకూలం
4. వందల సంవత్సరాల పాటు భూమిలో కలిసి పోవు

35. "జ్ఞానం <u>దీపం</u> వలె జీవితానికి వెలుగునిస్తుంది".

గీతగీసిన పదం దేనికి సంబంధించినది.

1. ఉపమేయం
2. ఉపమానం
3. ఉపమావాచకం
4. సమానధర్మం

36. "<u>కదన రంగం</u>లో వీరులు అమరులైనారు".

గీతగీసిన పదానికి పర్యాయపదాలు

1. యుద్ధభూమి, రణస్థలి
2. గుడి, దేవాలయం
3. పర్వతం, గిరి
4. అద్రి, గిరి

37. 'మాతృ భావన' పాఠం ఈ ఇతివృత్తానికి చెందినది

1. కర్షకుల యందు గౌరవం
2. ప్రజల యందు గౌరవం
3. స్త్రీలపట్ల గౌరవం
4. సైనికులపట్ల గౌరవం

38. <u>హరి</u>కి వంద వందనాలు

గీతగీసిన పదానికి నానార్థ పదాలు

1. ఇంద్రుడు, స్నేహితుడు
2. పండు, సుఖం
3. నీరు, రెల్లు
4. కోతి, విష్ణువు

39. “ముని” పదానికి వ్యుత్పత్త్యర్థం

1. ఓర్పు గలవాడు
2. మౌనందాల్చి ఉండేవాడు
3. మనువు సంతతివాడు
4. నేర్పు గలవాడు

40. “కడుపు” పదానికి ప్రకృతి పదం గుర్తించండి.

1. త్యాగం
2. ఆకాశం
3. గర్భం
4. గగనం

41. “జుట్లు ముడిపెట్టడం” జాతీయపదానికి అర్థం

1. తరిమికొట్టుట
2. స్నేహంగా ఉండుట
3. కలిసిమెలిసి
4. తగాదాపెట్టుట

42. మొక్కైవంగనిది మానైవంగునా - ఇది ఒక

1. సామెత
2. కళారూపం
3. జాతీయం
4. పొడుపుకథ

43. “వ్యక్తులు, సంస్థల మధ్య సమాచారాన్ని పరస్పరం పంచుకోవడానికి ఉపయోగించే సాధనాన్ని గురించి తెలిపే పాఠం

1. ఎద
2. ప్రియ మిత్రునికి
3. హితోక్తులు
4. కప్పతల్లి పెళ్ళి

44. “పున్నమికి పూత - అమావాస్యకు ఆరగింపు” ఏది.

1. కందిరీగల పుట్ట
2. తేనెపట్టు
3. చీమల పుట్ట
4. తుమ్మెద

45. ముద్దర్లు + ఉన్నట్లు - కలిపితే

1. ముద్దలురున్నట్లు
2. ముద్దర్లున్నట్లు
3. ముద్దరున్నట్లు
4. ముద్దర్లొన్నట్లు

46. ఆయన <u>మృదుమధురం</u>గా మాట్లాడుతారు.

గీతగీసిన పదం ఏ సమాసం.

1. విశేషణ ఉభయపద కర్మధారయ సమాసం
2. విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం
3. ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం
4. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

47. ప్రజలు <u>గందరగోళం</u>గా ఉన్నారు. గీతగీసిన పదానికి అర్థం.

1. అయోమయం
2. నకనక
3. మకమక
4. టకటక

48. "వస్తు ఉత్పత్తి పెరిగినా ధరలు తగ్గలేదు" - ఇది ఏ రకమైన వాక్యం.

1. అప్యర్థక వాక్యం
2. చేదర్థక వాక్యం
3. శత్రర్థక వాక్యం
4. క్త్వార్థక వాక్యం

49. ఔరా! సీతారాముల రథం ఎంత ముచ్చటగా ఉందో!

1. ఆశీరర్థక వాక్యము
2. ప్రశ్నార్థక వాక్యం
3. ఆశ్చర్యార్థక వాక్యం
4. అనుమత్యర్థక వాక్యం

50. "తొలి తెలుగు పురాణం"

1. మార్కండేయ పురాణం
2. గరుడ పురాణం
3. మత్స్య పురాణం
4. వాయు పురాణం

51. ‘క్లుప్తత’ ఈ ప్రక్రియ లక్షణం

1. వ్యాసం
2. పద్యం
3. గేయం
4. కథానిక

52. “పదకవితా పితామహుడు”

1. ముప్పాళ్ళ రంగనాయకమ్మ
2. శ్రీనాథుడు
3. తాళ్ళపాక అన్నమయ్య
4. తిక్కన

53. ఏ పద్యంలో గురులఘువులు సమానంగా ఉంటాయి

1. చంపకమాల
2. శార్దూలము
3. మత్తేభము
4. ఉత్పల మాల

54. అన్నప్రాశన అంటే

1. ఉపవాసం ఉండటం
2. జ్వరం వచ్చినప్పుడు శిశువుకు కొద్దిగా అన్నం తినిపించడం
3. శిశువుకు మొదటిసారి అన్నం తినిపించే కార్యక్రమం
4. అన్నాన్ని దేవుడికి నైవేద్యం పెట్టడం

55. సంస్కృత ప్రాకృత భవంబగు భాష

1. తద్భవము
2. దేశ్యము
3. తత్సమము
4. అన్యదేశ్యము

56. "పుష్కర బొమ్మలు బాగా వేస్తుంది", అని వాళ్ళ నాన్న గారు అన్నారు.
ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చగా

1. పుష్కర బొమ్మలు బాగా వేస్తుందని వాళ్ళ నాన్నగారు అన్నారు
2. పుష్కర బొమ్మలు బాగా వేయలేదని వాళ్ళ నాన్నగారు అన్నారు.
3. పుష్కరబొమ్మలు బాగా వేస్తుందని వాళ్ళ అన్న గారు అన్నారు.
4. పుష్కర బొమ్మలు బాగా వేసినా ఎవ్వరు చూడలేదని వాళ్ళ నాన్నగారన్నారు

57. 'లేదని' పదం విడదీసిన రూపం

1. లే + దని
2. లేద + అని
3. లేదు + అని
4. లేద + ని

58. కింది పదాలలో వ్యతిరేకార్థక క్రియా పదం

1. చూస్తే
2. తూస్తూ
3. చూసి
4. చూడక

59. పద్య లక్షణాలను తెలియజేసే శాస్త్రమే

1. బోధనశాస్త్రము
2. వ్యాకరణ శాస్త్రము
3. అలంకార శాస్త్రము
4. ఛందశ్శాస్త్రము

60. "మీరు పుస్తకాలు తీసుకోవచ్చు". ఇది ఏ రకమైన వాక్యం

1. అనుమత్యర్థక వాక్యం
2. ఆశ్చర్యార్థక వాక్యం
3. సంభావనార్థకం
4. నిశ్చయార్థకం

61. Choose the expression that can be used to give permission

1. By all means
2. I am ok
3. A small objection
4. No, don't take it.

62. How would you take your teacher's permission to leave the class a little early?

Choose your response from the following.

1. Don't stop me. I have to leave early.
2. I must leave the class now.
3. I can go out of the class.
4. May I leave the class a little early?

63. The title of the notice should be presented in:

1. a lengthy paragraph
2. a vague manner
3. multiplecolours
4. a concise and descriptive way

64. Choose the option that should be included in the header of a formal invitation.

1. date and time
2. host's information
3. dress code
4. event agenda

65. Choose the correctly punctuated sentence,

    1. Jody said, “How are you feeling, pa?”
    2. Jody said, “how are you feeling Pa?”
    3. Jody said How are you feeling, Pa?
    4. Jody said, “how are you feeling, Pa?

66. Each of them (A)/ who visit her (B)/ has to touch (C)/ her feet (D).

    Choose the option that has a grammatical error

    1. A
    2. B
    3. C
    4. D

67. Choose the suffix that suits to get the adjectival form of the word “hero”

    1. in
    2. ly
    3. ic
    4. ism

68. Choose the correct option that indicates the arrangement of the words in alphabetical order.

    A. intelligent

    B. inequality

    C. intolerance

    D. integrate

    1. B D A C
    2. D B C A
    3. B A D C
    4. D A B C

69. Choose the meaning of the idiom 'for ages'.

1. for doing service
2. for finishing a work
3. for a very long duration
4. for competition

70. I promise to ________ your brother when I visit Lucknow next.

Choose the correct phrase that fits the blank.

1. look in on
2. look up
3. look after
4. look out

71. Choose the mis-spelt word.

1. ensambles
2. awkwardly
3. ancestors
4. auspicious

72. Choose the option that can be used as a one word substitute for "a person who studies the human race, especially of its origins."

1. a linguist
2. an omnipresent
3. an anthropologist
4. an ornithologist

73. Seven had been quite upset about Mr. Nath's <u>gaunt</u> appearance and was sure that he was starving.

Choose the synonym of the word 'gaunt'

1. arrange
2. starve
3. unsure
4. sickly

74. The house wife searched <u>frantically</u> for her certificates in the almirah.

Choose right pair of opposite words of the word 'frantically'

1. calmly; composedly
2. desperately; peacefully
3. serenely; needlessly
4. chaotically; placidly

75. The doctor goes _____ to treat the patients.

Choose the option that fits the blank.

1. for hospital
2. for the hospital
3. to the hospital
4. to hospital

76. She may feel jealous ______ your success.

Choose the preposition that fits the blank.

1. with
2. of
3. on
4. without

77. Choose the sentence in which the past perfect tense is properly used.

1. She had torn her dress yesterday.
2. When she had come back from school yesterday, she tore her dress.
3. When she came back from school yesterday, she had torn her dress.
4. She had come back from school yesterday.

78. Rani: Why are you turning on the radio?

Ravi: I ______ (listen) to the news.

Choose the option that fits the blank.

1. have listened
2. am listened
3. have listening
4. am listening

79. The little girl wondered, "Will I be home before the TV show begins?"

Choose the reported speech of the sentence above.

1. The little girl asked why she will be home before the TV Show begins.
2. The little girl wondered if she would be home before the TV show began.
3. The little girl wondered if who will be home after the TV show begins?
4. The girl asked the TV show how she would be home after the show had begun.

80. Second-hand books ______ on the pavement every Saturday.

Choose the option that fits the blank.

1. are bought and sold by
2. is bought
3. are bought and sold
4. bought and sold

81. The United Nations _____ nearly two hundred member states.

Choose the verb that fits the blank.

1. are
2. has
3. have
4. were

82. Choose the sentence that has an adverbial clause.

1. If you give respect, you get respect.
2. The hand that rocks the cradle rules the world.
3. Do you think that I am a fool?
4. I know you have great regard for me.

83. His disability came without any medical explanation.

The above sentence has _______ nouns

1. four
2. three
3. two
4. five

84. Oh, grandpa, I'm so glad you're not dead.

In the above sentence, 'Oh' is:

1. a preposition
2. a pronoun
3. an adjective
4. an interjection

85. He was short. He was sharp.

Both the above sentences can be combined as:

1. He was short and sharp.
2. He was short but sharp.
3. He was short so sharp.
4. He was so short and so he was sharp.

86. Preachers preach many good things; ________, many of them do not practice what they preach.

Choose the linker that fits the blank.

1. However
2. So
3. That
4. Such

87. Sriram continued his batting carefully ______ his team though he was hungry.

Choose the phrasal preposition that fits the blank.

1. due to
2. for the sake of
3. in front of
4. in addition to

88. He may come here this evening.

This sentence indicates:

1. offer
2. permission
3. compulsion
4. possibility

89. Read the following passage.

"In the vibrant tapestry of Indian culture, tradition weaves its colourful threads, binding generations with rituals and customs. From the majestic temples echoing with devotional chants to the bustling bazaars alive with the aromas of spices, India's essence lies in its diversity and unity. Every festival, a celebration of harmony, every dance, a tale of ancient grace, India's cultural mosaic mesmerizes the world with its timeless beauty and depth."

Choose the metaphor used to describe the role of tradition in Indian culture in the provided passage.

1. A river flowing through time
2. A tapestry woven with threads of wisdom
3. A mirror reflecting the soul of the nation
4. A mountain standing steadfast amidst change

90. Read the following passage.

"In the vibrant tapestry of Indian culture, tradition weaves its colourful threads, binding generations with rituals and customs. From the majestic temples echoing with devotional chants to the bustling bazaars alive with the aromas of spices, India's essence lies in its diversity and unity. Every festival, a celebration of harmony, every dance, a tale of ancient grace, India's cultural mosaic mesmerizes the world with its timeless beauty and depth."

According to the passage, identify the aspect of Indian culture that mesmerizes the world.

1. Its ancient temples
2. Its bustling bazaars
3. Its diverse festivals
4. Its traditional dances

91. The moon moves around the Earth in

1. 24 hours
2. 27 days
3. 59 days
4. 365 ¼ days

చంద్రుడు భూమి చుట్టూ తిరిగిరావడానికి పట్టు సమయం

1. 24 గంటలు
2. 27 రోజులు
3. 59 రోజులు
4. 365 ¼ రోజులు

92. The distance between two contour lines shows

1. The difference in temperature
2. The difference in vegetation
3. The difference in soil
4. The difference in elevation

రెండు కాంటూరు రేఖల మధ్య దూరం దీనిని తెలియజేస్తుంది.

1. ఉష్ణోగ్రతలలో వ్యత్యాసం
2. వృక్షసంపదలో వ్యత్యాసం
3. నేలలో వ్యత్యాసం
4. ఎత్తులలో వ్యత్యాసం

93. The Bio – reserves that have been included in the world network of biosphere reserves

ప్రపంచ జీవావరణ నిల్వల చట్రంలో చేర్చబడిన బయోరిజర్వులు

1. 18
2. 10
3. 12
4. 20

94. The soil conservation method that helps to retain soil moisture

1. Terrace Farming
2. Mulching
3. Shelter belts
4. Rock Dam

నేలలోని తేమను పట్టి ఉంచే మృత్తికా సంరక్షణ పద్ధతి

1. టెర్రస్ ఫార్మింగ్
2. మల్చింగ్
3. షెల్టర్ బెల్ట్స్
4. రాక్‌డ్యామ్

95. The tropic of cancer does not pass through

1. Rajastan
2. Odisha
3. Chattisgarh
4. Tripura

ఈ రాష్ట్రం గుండా కర్కటరేఖ ప్రయాణించదు

1. రాజస్థాన్
2. ఒడిశా
3. చత్తీస్ఘర్
4. త్రిపుర

96. The part of Himalayas lying between Satlej and Kali rivers

1. Punjab Himalayas
2. Kumaon Himalayas
3. Nepal Himalayas
4. Assam Himalayas

సట్లెజ్ మరియు కాళీ నదుల మధ్య ఉన్న హిమాలయ భాగం

1. పంజాబ్ హిమాలయాలు
2. కుమయూన్ హిమాలయాలు
3. నేపాల్ హిమాలయాలు
4. అస్సాం హిమాలయాలు

97. Western disturbances come from

1. Arabian sea
2. Mediterranean sea
3. Red sea
4. Baltic sea

పశ్చిమ విక్షోభాలు ఇక్కడి నుండి వస్తాయి.

1. అరేబియా సముద్రం
2. మధ్యధరా సముద్రం
3. ఎర్ర సముద్రం
4. బాల్టిక్ సముద్రం

98. One of the following river is flowing towards West

1. Godavari
2. Krishna
3. Narmada
4. Cauveri

ఈ క్రింది వానిలో పశ్చిమదిశగా ప్రవహిస్తున్న నది

1. గోదావరి
2. కృష్ణా
3. నర్మదా
4. కావేరి

99. It is NOT a duty of traffic police

1. Regulate the flow of traffic
2. Filing the FIR
3. Inculcate awareness on road usage
4. Emergency medical help to the victims

ట్రాఫిక్ పోలీసు విధి కానిది

1. రద్దీ క్రమబద్ధీకరణ
2. FIR ను ఫైల్ చేయటం
3. రహదారి వినియోగంపై అవగాహన కల్పించటం
4. క్షతగాత్రులకు అత్యవసర సహాయాన్ని అందించటం

100. Rythu Bazars were started in our state in the year

మన రాష్ట్రంలో రైతుబజార్లు ప్రారంభించబడిన సంవత్సరం

1. 1998
2. 1999
3. 2000
4. 2001

101. Breeding of fish in specially constructed tanks and ponds

1. Pisciculture
2. Horticulture
3. Sericulture
4. Viticulture

ప్రత్యేకంగా నిర్మించబడిన చెరువులలోను, కాలువలలోనూ చేపలను పెంచటం

1. పిసి కల్చర్
2. హార్టి కల్చర్
3. సెరికల్చర్
4. విటీకల్చర్

102. One of the following is NOT a natural fibre

1. Wool
2. Silk
3. rayon
4. linen

క్రింది వాటిలో సహజ నూలు కానిది

1. ఉన్ని
2. పట్టు
3. రేయాన్
4. నార

103. These are NOT taken into consideration when calculating the literacy rate

1. 7 years and above
2. 0 – 6 years
3. 14 years and above
4. 0 – 14 years

అక్షరాశ్యతా శాతాన్ని లెక్కించునప్పుడు పరిగణనలోనికి తీసుకొనబడని వారు

1. 7 సం॥లు పైబడినవారు
2. 0 - 6 సంవత్సరాలు
3. 14 సం॥లు పైబడినవారు
4. 0 - 14 సంవత్సరాలు

104. This is NOT a feature of organised sector

1. Health Facilities
2. Paid Holidays
3. Exploitation of Labour
4. Job security

వ్యవస్థీకృత రంగ లక్షణం కానిది

1. వైద్య సదుపాయాలు
2. వేతనంతో కూడిన సెలవులు
3. శ్రమదోపిడీ
4. ఉద్యోగ భద్రత

105. According to 2001 census number of people have been reported as migrants in India.

1. 300 million
2. 307 million
3. 315 million
4. 325 million

భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం వలస వెళ్ళిన వారు

1. 300 మిలియన్లు
2. 307 మిలియన్లు
3. 315 మిలియన్లు
4. 325 మిలియన్లు

106. The standard calories per day for the people living in urban area are

పట్టణ ప్రాంతంలో నివసించే వారు రోజుకి తీసుకోవలసిన ప్రామాణిక కాలరీలు

1. 2400
2. 2100
3. 2000
4. 1800

107. The first state that is following organic farming in India

1. Punjab
2. Kerala
3. Sikkim
4. Meghalaya

భారతదేశంలో సేంద్రీయ వ్యవసాయాన్ని అనుసరిస్తున్న మొదటి రాష్ట్రం

1. పంజాబ్
2. కేరళ
3. సిక్కిం
4. మేఘాలయ

108. One of the following is NOT an Indian Multi National Company

1. Infosys
2. Ford Motors
3. Ranbaxy
4. Asian paints

క్రింది వానిలో భారతీయ బహుళ జాతిసంస్థ కానిది

1. ఇన్ఫోసిస్
2. ఫోర్డ్‌మోటార్స్
3. రాన్‌బాక్సి
4. ఏషియన్ పెయింట్స్

109. The most abundantly available factor of production in India

1. Land
2. Labour
3. Capital
4. Enterprise

భారతదేశంలో సమృద్ధిగా లభించే ఉత్పత్తి కారకం

1. భూమి
2. శ్రమ
3. మూలధనం
4. వ్యవస్థాపన

110. Belum caves are located in

1. YSR Kadapa
2. Kurnool
3. Chittoor
4. Nellore

బెలూమ్ గుహలు ఇచ్చట కలవు

1. YSR కడప
2. కర్నూలు
3. చిత్తూరు
4. నెల్లూరు

111. The Persian poet who was known as “The parrot of India”

1. Alberuni
2. Amir Khusrau
3. Ibn Batuta
4. Barani

“భారతదేశపు చిలుక” అని పిలువబడిన పర్షియన్ కవి

1. ఆల్ బెరూనీ
2. అమీర్ ఖుస్రూ
3. ఇబన్ బటుట
4. బరని

112. Akbar divided his kingdom into the number of Subas

అక్బర్ తన రాజ్యాన్ని ఇన్ని సుబాలుగా విభజించాడు

1. 15
2. 10
3. 20
4. 25

113. Capital of Tipu Sultan

1. Calcutta
2. Seringapatnam (Srirangapatnam)
3. Buxar
4. Madras

టిప్పు సుల్తాన్ రాజధాని

1. కలకత్తా
2. శ్రీరంగపట్టణం
3. బక్సార్
4. మద్రాస్

114. Nij and Ryoti are the methods of the crop cultivation system of

1. Jute
2. Indigo
3. Tea
4. Cotton

నిజ్, రైతీ అనేవి ఈ పంట సాగు విధానంలోని పద్ధతులు

1. జనపనార
2. నీలిమందు
3. తేయాకు
4. ప్రత్తి

115. Songram sangma revolt occurred in

1. Bengal
2. Assam
3. Odisha
4. Jharkhand

సాంగ్రామ్ సంగ్మా తిరుగుబాటు జరిగిన రాష్ట్రం

1. బెంగాల్
2. అస్సాం
3. ఒడిశా
4. జార్ఖండ్

116. The 'Nobility' in France belongs to this estate in the late $18^{th}$ century

18వ శతాబ్దం చివర ఫ్రాన్స్‌లోని 'కులీన వర్గం' - ఈ ఎస్టేట్‌కి చెందినవారు

1. 1
2. 2
3. 3
4. 4

117. This is NOT one of the basic principles of UNO

1. Preserve peace
2. Uphold human rights
3. Promote Social Progress
4. Conservation of environment

క్రింది వానిలో ఐక్యరాజ్యసమితి మౌలిక లక్ష్యం కానిది

1. ప్రపంచశాంతి పరిరక్షణ
2. మానవ హక్కులను కాపాడడం
3. సామాజిక ప్రగతిని ప్రోత్సహించుట
4. పర్యావరణ పరిరక్షణ

118. British women got the right to vote in the year.
బ్రిటీషు మహిళలు ఓటు హక్కు పొందిన సంవత్సరం

1. 1921
2. 1920
3. 1919
4. 1918

119. He got dictatorship by 'Enabling Act'

1. Lenin
2. Hitler
3. Mussolini
4. Stalin

'ఎనేబ్లింగ్ యాక్ట్' తో నియంతృత్వాన్ని పొందిన వారు

1. లెనిన్
2. హిట్లర్
3. ముస్సోలిని
4. స్టాలిన్

120. The member countries in UNO when it was formed
ఐక్యరాజ్యసమితి ఏర్పడినపుడు సభ్యులుగా ఉన్న దేశాలు

1. 200
2. 54
3. 56
4. 193

121. “Telecom Revolution” was initiated in India by

1. Rajiv Gandhi
2. Indira Gandhi
3. VP Singh
4. PV Narasimha Rao

ఇండియాలో ‘టెలికం విప్లవం’ను ఆరంభించినవారు

1. రాజీవ్ గాంధీ
2. ఇందిరా గాంధీ
3. వి.పి. సింగ్
4. పి.వి. నరసింహారావు

122. He played key role in integration of princely states.

1. Jawahar Lal Nehru
2. Mahatma Gandhi
3. Sardar Vallabhai Patel
4. Lal Bahadur Sastry

సంస్థానాల విలీనంలో ప్రముఖ పాత్ర పోషించిన వారు

1. జవహర్ లాల్ నెహ్రు
2. మహాత్మాగాంధీ
3. సర్దార్ వల్లబాయి పటేల్
4. లాల్ బహుదూర్ శాస్త్రి

123. This plays a major role in get rid of stereo types.

1. Property
2. Transport
3. Laws
4. Education

మూస ధోరణుల నుండి విముక్తి పొందడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది.

1. సంపద
2. రవాణా
3. చట్టాలు
4. విద్య

124. She is regarded as the "Mother of Indian feminism"

1. Pandita Ramabai
2. Durgabai Deshmukh
3. Savitribai Phule
4. Sarojini Naidu

"భారతీయ స్త్రీ వాద మాతామహి" అని కీర్తించబడినవారు.

1. పండిత రమాబాయి
2. దుర్గాబాయి దేశ్‌ముఖ్
3. సావిత్రిబాయి పూలే
4. సరోజినీ నాయుడు

125. The scheduled castes and the scheduled tribes (prevention of atrocities) Act was framed in

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం రూపొందించనబడిన సంవత్సరం

1. 1989
2. 1990
3. 1992
4. 1995

126. It is NOT among the factors that protects the unity of the country

1. Single Judiciary
2. Uniformity in fundamental laws
3. All India Civil services
4. Reservations

దేశ ఐక్యతను కాపాడే అంశాలలో లేనిది

1. ఒకే న్యాయవ్యవస్థ
2. మౌలిక చట్టాలలో సారూప్యత
3. అఖిల భారత సివిల్ సర్వీసులు
4. రిజర్వేషన్లు

127. The constituent assembly adopted the constitution in the year

రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన సంవత్సరం

1. 1946
2. 1947
3. 1949
4. 1950

128. Separation of religion from the state power

1. Socialism
2. Secularism
3. Democracy
4. Fraternity

ప్రభుత్వ అధికారం నుండి మతాన్ని వేరుచేయుటము

1. సోషలిజం
2. లౌకికవాదం
3. ప్రజాస్వామ్యం
4. సౌభ్రాతృత్వం

129. The dream of Dr. Martin Luther king Jr. is "people should be respected by" their

1. Colour
2. Education
3. Character
4. Religion

"ప్రజలు దీనిని బట్టి గౌరవింపబడాలనేది" డా॥ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ యొక్క కల

1. రంగు
2. విద్య
3. వ్యక్తిత్వం
4. మతం

130. This is NOT in the list of the minimum conditions of a democratic election

1. Everyone should be able to choose
2. Single party system in the country
3. Elections should be conducted in a free and fair manner
4. Elections must be held regularly

ప్రజాస్వామ్య ఎన్నికలకు అవసరమైన కనీస పరిస్థితులలో లేనిది

1. ప్రతి ఒకరూ ఎంపిక చేసుకోగలిగేలా ఉండాలి
2. దేశంలో ఏక పార్టీ వ్యవస్థ ఉండుట
3. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయబద్దంగా జరగాలి
4. క్రమం తప్పక ఎన్నికలు నిర్వహించాలి.

131. The first state that implemented local self government in India

1. Andhra Pradesh
2. Rajastan
3. Uttar Pradesh
4. Kerala

భారతదేశంలో స్థానిక స్వపరిపాలనను అమలు చేసిన మొదటి రాష్ట్రం

1. ఆంధ్రప్రదేశ్
2. రాజస్థాన్
3. ఉత్తరప్రదేశ్
4. కేరళ

132. Hindu Succession Amendment Act is passed in

హిందూ వారసత్వ (సవరణ) చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం

1. 2003
2. 2005
3. 2007
4. 2010

133. This is one of the hazardous industry that is growing rapidly in South Asia

1. Fertilizers
2. Asbestos
3. Ship - breaking
4. Petro chemicals

దక్షిణాసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రమాదకరమైన పరిశ్రమ

1. ఎరువులు
2. ఆస్బెస్టాస్
3. షిప్ బ్రేకింగ్
4. పెట్రో రసాయనాలు

134. The Great bath in Mohenjodaro was used by

1. Royal family
2. Soldiers
3. All people
4. All women

మొహంజోదారోలోని గొప్ప స్నానవాటికను వీరు ఉపయోగించేవారు

1. రాజ కుటుంబీకులు
2. సైనికులు
3. ప్రజలందరు
4. మహిళలందరు

135. He advocated that "all are equal before God"

1. Tukaram
2. Surdas
3. Ravidas
4. Kabir

"దేవుని ఎదుట అందరూ సమానమే" అని బోధించిన వారు

1. తుకారాం
2. సూరదాస్
3. రవిదాస్
4. కబీర్

136. It is NOT one of the ways that preached by Chaitanya Mahaprabhu to realise the presence of God.

1. Love
2. Devotion
3. Song
4. Brahmacharya

దేవుని సన్నిధిని చేరుకోవటానికి చైతన్య మహాప్రభు బోధించిన మార్గాలలో ఇది ఒకటి కాదు.

1. ప్రేమ
2. భక్తి
3. గానం
4. బ్రహ్మచర్యం

137. He used "Brahmi Script" in all his inscriptions

1. Chandragupta
2. Ganapathideva
3. Ashoka
4. Krishnadeva Raya

ఇతను తన శాసనాలు అన్నింటిలోనూ "బ్రాహ్మీలిపి"ని ఉపయోగించాడు

1. చంద్రగుప్తుడు
2. గణపతిదేవుడు
3. అశోకుడు
4. కృష్ణదేవరాయలు

138. The first king of the Magadha Kingdom

1. Mahapadmananda
2. Bimbisara
3. Ajatasatru
4. Ashoka

మగధ రాజ్య మొదటి రాజు

1. మహాపద్మనందుడు
2. బింబిసారుడు
3. అజాతశత్రువు
4. అశోకుడు

139. This is NOT a fact about Aims of Social studies

1. Aims have permanent values
2. Aims are long term achievements
3. Aims emerge from objectives
4. Aims provide the direction in Education

సాంఘిక శాస్త్ర ఆశయాల గురించి వాస్తవం కానిది

1. ఆశయాలకు శాశ్వత విలువలుంటాయి.
2. ఆశయాలు దీర్ఘకాలిక సాధితాలు
3. లక్ష్యాల నుండి ఆశయాలు ఉద్భవిస్తాయి
4. ఆశయాలు విద్యలో దిశానిర్దేశం చేస్తాయి

140. "A student used in his journey the knowledge of 'Traffic Education' that he learned from his lesson"

It is one of the following learning objectives

1. Remembering
2. Understanding
3. Applying
4. Analysing

"ఒక విద్యార్థి 'రవాణా విద్య' పాఠ్యాంశము ద్వారా నేర్చుకున్న జ్ఞానాన్ని తన ప్రయాణంలో వినియోగించుకున్నాడు''.

ఇది ఈ క్రింది అభ్యసనా లక్ష్యానికి సంబంధించినది

1. గుర్తు తెచ్చుకొనుట
2. అవగాహన చేసుకొనుట
3. అనువర్తించటం
4. విశ్లేషించటం

141. NCF – 2005 suggested to teach Political science instead of Civics in this level

1. Primary level
2. Upper Primary level
3. Secondary level
4. Intermediate level

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 ప్రకారం ఈ స్థాయిలో పౌరనీతికి బదులుగా రాజనీతిశాస్త్రాన్ని బోధించాలని సూచించారు.

1. ప్రాథమిక స్థాయి
2. ప్రాథమికోన్నత స్థాయి
3. మాధ్యమిక స్థాయి
4. మాధ్యమికోన్నత స్థాయి

142. A student observed the physical map of India and told states through which the Godavari River passes. It is the mapping skill of

1. Map Drawing
2. Map Reading
3. Map Pointing
4. Indentifying Directions in map

విద్యార్థి భారతదేశ పటాన్ని పరిశీలించి గోదావరి నది ఏయే రాష్ట్రాల గుండా వెళుతుందో తెలియజేశాడు. ఇది ఈ పటనైపుణ్యంలోనిది.

1. పటాన్ని గీయుట
2. పటాన్ని చదువుట
3. పటాన్ని గుర్తించుట
4. పటంలో దిక్కులను గుర్తించుట

143. Secondary Education commission was formed in the year.
మాధ్యమిక విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం

1. 1955 - 56
2. 1957 - 58
3. 1952 - 53
4. 1959 – 60

144. This does not come under the scope of social science

1. Sociology
2. Political science
3. Geography
4. Physical Science

సాంఘికశాస్త్ర పరిధిలోనికి రాని అంశం

1. సామాజిక శాస్త్రం
2. రాజనీతి శాస్త్రం
3. భూగోళ శాస్త్రం
4. భౌతిక శాస్త్రం

145. This teaching method is based on the principles of 'Learning by Living' and 'Learning by doing'

1. Project method
2. Heuristic method
3. Experimental method
4. Lecture method

'జీవిస్తూ నేర్చుకోవాలి' మరియు 'పనిచేస్తూ నేర్చుకోవాలి' అనే సూత్రాలపై ఆధారపడే బోధనా పద్ధతి

1. ప్రకల్పన పద్ధతి
2. అన్వేషణ పద్ధతి
3. ప్రయోగాత్మక పద్ధతి
4. ఉపన్యాస పద్ధతి

146. National Council of Educational Research and Training (NCERT) was established in

జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ (NCERT) స్థాపించబడిన సంవత్సరం

1. 1958
2. 1960
3. 1961
4. 1962

147. 'Muse' means

1. Goddess of Education
2. Temple
3. Laboratory
4. Matrices

'మ్యూజ్' అనగా

1. విద్యాదేవత
2. ఆలయం
3. ప్రయోగశాల
4. మాతృకలు

148. One of the following is a resource of economic importance

1. Park
2. Radio station
3. Museum
4. Factory

ఈ క్రింది వానిలో ఆర్థిక ప్రాముఖ్యత గల వనరు

1. పార్కు
2. రేడియోస్టేషన్
3. మ్యూజియం
4. పరిశ్రమ

149. The committee that suggested "Learning without Burden"

1. Radha Krishnan Commission
2. Sri Prakash Committee
3. Yashpal Committee
4. Secondary Education Commission

'భారంలేని అభ్యసనం'ను సూచించిన వారు.

1. రాధాకృష్ణన్ కమీషన్
2. శ్రీ ప్రకాష్ కమిటీ
3. యశ్‌పాల్ కమిటీ
4. మాధ్యమిక విద్యా కమీషన్

150. Quarterly, Half – yearly and Annual examination are related to this evaluation

1. Summative Assessment
2. Formative Assessment
3. Group Assessment
4. Diagnostic Assessment

త్రైమాసిక, అర్ధసంవత్సర, వార్షిక పరీక్షలు ఈ మూల్యాంకనానికి సంబంధించినవి

1. సంగ్రహణాత్మక / సంకలనాత్మక మూల్యాంకనం
2. నిర్మాణాత్మక /రూపణ మూల్యాంకనం
3. జట్టు మదింపు
4. లోపనిర్ధారణ మూల్యాంకనం